



నేటి దినపత్రిక **సూర్య**
www.suryaa.com

**రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్**

మంగళవారం 22 జూలై 2025 పేజీలు 8


# రైతుల కంటే ఏది ముఖ్యం కాదు

- ఎరువుల కొరత ఉన్నట్లు కొందరు కృత్రిమంగా క్రియేట్ చేస్తున్నారు
- స్టాక్ డీటెయిల్స్ ఆన్లైన్లో ఉండేలా చర్యలు తీసుకోవాలి
- ఆందోళన అవసరం లేదు కావలసినంత యూరియా స్టాక్ ఉంది
- ఎరువులకు సంబంధించి ఫిర్యాదులకు ప్రత్యేక డెస్క్ ఏర్పాటు
- భారీ వర్షాల కారణంగా అప్రమత్తంగా ఉండాలి
- ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించాలి
- జిల్లా కలెక్టర్లు ఆకస్మిక తనిఖీలు చేయాలి
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లకు సూచించిన సీఎం రేవంత్ రెడ్డి







వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జులై 21)ః వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచించారు. వికారాబాద్ జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హార్స్ చౌదరి, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ముఖ్య మంత్రి మాట్లాడుతూ.... అన్ని విభాగాల అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. మిగతా 3లో

# పాలన...పరేషాన్

- పత్తాలేని ప్రత్యేక అధికారులు
- పంచాయతీలలో ప్రత్యేక ఇబ్బందులు
- భారం అంతా పంచాయతీ కార్యదర్శుల పైనే
- సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న గ్రామాలు



పెద్దేముల్ మండల ఓంలానాయక్‌తండా గ్రామ పంచాయతి భవనం (ఫైల్ ఫోటో)

పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 21)ః గ్రామ పంచాయతీలల్లో ప్రస్తుతం ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుంది. సర్పంచ్‌ల పదవి కాలం ముగియడంతో గెజిటెడ్ స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించి పాలన భాధ్యతలు అప్పగించింది. మిగతా 3లో


బిఎంఆర్ గ్రౌండ్ యజమాని బండారు శ్రీకాంత్ రెడ్డి తన కూతురికి బోనం ఎత్తి మురిసిపోయారు.
గండిపేట్ మేజర్ న్యూస్ ( జూలై 21)

# వర్షాలపై అప్రమత్తంగా ఉండండి

- మేడ్చల్ కలెక్టర్ మను చౌదరికి సీఎం ఆదేశాలు
- అన్ని విభాగాలతో సమన్వయంగా పనిచేయండి - ట్రాఫిక్, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి








మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 21):రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. మిగతా 2లో

## ఎమ్మెల్యే కసిరెడ్డి సమక్షంలో

# కాంగ్రెస్‌లో చేరిక



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 21):
మాడ్గుల మండలం కలకొండ గ్రామ పంచాయతికి చెందిన చింతపల్లి వెంకటయ్యగౌడ్, లక్ష్మణ్‌నాయక్, రాంజీ నాయక్, సైదులు తదితర 20మంది సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరినట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. మిగతా 2లో

# ఆలూర్ రోడ్డును బాగు చేయండి

## -గుంతమయంగా మారిన ఆలూర్-తంగడపల్లి రోడ్డు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 21) ఃచేవెళ్ల మండలం ఆలూర్ గ్రామం ప్రధాన రహదారి అధ్వాన్నంగా మా రిందని, గ్రామస్తులు, ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని పీడీఎస్‌యూ నాయకులు బొజ్జ శ్రీకాంత్, మాది రెడ్డిపల్లి కుమార్, చెనిగళ్ల మహేందర్, ఆశోక్, పవన్ మండిపడ్డారు. మిగతా 2లో

# పెన్షన్ ఇవ్వడానికి చేతకాకుంటే ముఖ్యమంత్రి రాజీనామా చేసి ఇంట్లో కూర్చోవాలి



- బడా భూస్వాములకు ఇచ్చేందుకు డబ్బులు ఉన్నాయి..
- పేదవారికి పెన్షన్ పెంచేందుకు డబ్బులు లేవా..!
- కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- పద్మశ్రీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ







ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూలై 21) : దివ్యాంగులకు, వృద్ధులకు, వితంతువులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్లు పెంచి ఇవ్వడానికి చేతకాకపోతే ముఖ్యమంత్రి రాజీనామా చేసి ఇంట్లో కూర్చోవాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మండిపడ్డారు.సోమవారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్ లో వీహెచ్ పి ఎస్, సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ కమిషన్ మాజీ మెంబర్ ఆచారి తో కలిసి హాజరై మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ పేరుతో రూ.20 వేల కోట్లు ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దివ్యాంగులు ఎందుకు గుర్తు రావడం లేదన్నారు. ప్రతిపక్ష పార్టీలు కూడా దివ్యాంగులకు ఎందుకు పెన్షన్ ఇవ్వడం లేదని ప్రశ్నించడం మాని రైతు రుణమాఫీ,ఇంకా పూర్తి చేయలేదని అడగటం దేనికి సంకేతం అన్నారు రేవంత్ రెడ్డి మాట ప్రకారం ఆగస్టు నెల నుంచైనా దివ్యాంగులకురూ.6 వేలు, చేయూత పెన్షన్ రూ .4000 .కండరాల క్షీణిత గల వారికి .రూ 1500 పెన్షన్, పెంచుతావా లేదా అని ప్రశ్నించారు. అంతేకాకుండా పెండింగ్ లో ఉన్న పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని, స్థానిక సంస్థలలో రాజకీయ రిజర్వేషన్ కల్పించాలన్నారు,బడా భూస్వాములకు రైతు భరోసా పథకం ద్వారా డబ్బులు ఇచ్చేందుకు ప్రభుత్వం వద్ద డబ్బులున్నాయి కానీ తినడానికి తిండి లేని పేదవారికి చేయూత పెన్షన్ ఇచ్చేందుకు ప్రభుత్వం వద్ద డబ్బులు లేవా అని ఆయన ప్రశ్నించారు గత అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో కౌలు రైతుకు 15000 భూమిలేని వ్యవసాయ కూలీలకు 12,000 ఇస్తామన్న డబ్బులు ఎప్పుడు రైతుల ఖాతాలో జమ చేస్తారని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి 19 నెలలు గడుస్తున్న ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం లో అంతర్యం ఏమిటో ప్రజలకు చెప్పాలన్నారు గత 19 నెలలుగా పెంచుతామన్న పెన్షన్ పెంచకపోవడం వల్ల ఒక్కొక్కరూ ఎంత నష్టపోయారు లెక్క కట్టి చెప్పారు. 20వేల కోట్లు బడా భూస్వాములకు ఖాతాలో జమ చేస్తారే తప్ప చేతులు లేని వారికి డబ్బులు ఇవ్వడంలో ప్రభుత్వం తాత్సరం చేస్తుందన్నారు. 50 లక్షల మంది పేదల సమస్యను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మంద కృష్ణ మాదిగ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్య సౌకర్యాలు లేక పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితం గానే ఆరోగ్య శ్రీ పథకాన్ని అప్పటి ముఖ్యమంత్రి దివంగత రాజశేఖరరెడ్డి ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. బీద ప్రజల అట్టడుగు వర్గాల పక్షాన ఎమ్మార్పీఎస్ ఎన్నో పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీదల పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు పేదల పెన్షన్ పెంపు విషయంలో అధికార ప్రతిపక్ష పార్టీల వైఖరి స్పష్టం చేయాలని ఆయన అన్నారు ఆగస్టు 13న హైదరాబాదులో బహిరంగ సభ జరుగుతుందని ఈ సభకు జిల్లాలోని పెన్షన్ దారులంతా పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విహెచ్ పిఎస్, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల, రాష్ట్ర ,జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## నాయీబ్రాహ్మణ కులవృత్తిని దెబ్బతీసే ఆర్టికల్ 19ను ఎత్తివేయాలి

– నందిగామ నాయీబ్రాహ్మణసంఘం అధ్యక్షులు చంద్రశేఖర్



నందిగామ, మేజర్‌న్యూస్ (జూలై 21): మనిషి పుట్టుక నుండి చావు వరకు అన్నింటిలోనూ ముందుండే నాయీ బ్రాహ్మణుల కులవృత్తిని దెబ్బతీసే ఆర్టికల్ 19ను ప్రభుత్వం ఎత్తివేయాలని నందిగామ నాయీబ్రాహ్మణసంఘం అధ్యక్షులు జి.చంద్రశేఖర్ కోరారు. నాయీబ్రాహ్మణ వృత్తిని ఆర్టికల్ 19 ద్వారా వేరేవాళ్ళు కూడ చేస్తుండడంతో దశాబ్దాల కాలంగా కేవలం కులవృత్తినే నమ్ముకొని కుటుంబాలను పోశించుకుంటున్న నాయీ బ్రాహ్మణులు ఆందోళనకు గురవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం చంద్రశేఖర్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ప్రభుత్వం మానవతాధృక్పధంతో ఆర్టికల్ 19ను ఎత్తివేసేలా చూడాలని చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు.

## బాలయ్య మృతిపట్ల యువనేత సంతాపం



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 21) : మండల పరిధి లోని మొగిలిగిద్ద గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ర్యాకల చిన్న బాలయ్య మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ యువనాయకుడు వై రవీందర్ యాదవ్ సోమవారం గ్రామానికి చేరుకుని బాలయ్య మృతదేహానికి పూల మాలలు వేసి నివాళుల ర్పించారు. ర్యాకల చిన్న బాలయ్య మృతి పార్టీకి తీరని లోటని, ఆయన కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. బాలయ్య కుటుంబాన్ని పరామర్శించిన వారిలో మాజీ జెడ్పి వైస్ చైర్మెన్ ఈట గణేష్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, నాయకులు వీరేశం గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీ కొని యువకుడు మృతి

ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూలై 21) ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి గ్రామంలో సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన ఆగి ఉన్న లారీని బైకు ఢీకొనడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు తలకొండపల్లి మండలం గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు బైక్ పై ప్రయాణిస్తూ ఆగి ఉన్న లారీని వెనక ఢీకొట్టడంతో అశోక్(23) అనే యువకుడు మృతి చెందాడు. మరొక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన వ్యక్తికి ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.

## వర్షాలపై అప్రమత్తంగా ఉండండి

**మొదటిపేజీ తరువాయి...** వర్షాల పరిస్థితిపై సోమవారం సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఒ హరిప్రియ, డిఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, సిపిఒ శేఖర్, వ్యవసాయ అధికారిణి చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

**హైదరాబాద్‌కు ప్రత్యేక బృందాలు:**గత మూడు రోజులుగా రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయని, హైదరాబాద్ నగరంలో 150 ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేశామని సీఎం తెలిపారు. వాతావరణ సూచనల మేరకు కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా సమన్వయం జరుగుతోందన్నారు. ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా పోలీస్ కమిషనరేట్ల పరిధిలో ఉన్న అధికారులే ప్రత్యక్షంగా పరిస్థితిని ప్రత్యక్షంగా సమీక్షించాలని ఆదేశించారు.**ఆరోగ్య, పశుసంరక్షణపై దృష్టి:**గిరిజన ప్రాంతాల్లో అంటువ్యాధులు వ్యాపించకుండా ఐటీడీఏ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, పీహెచ్‌సీలు, ఆసుపత్రుల్లో వైద్యుల్ని సిద్ధంగా ఉంచాలని సూచించారు. పశువులకు రోగాలు సోకకుండా వెటర్నరీ విభాగం అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.**యూరియా సరిపోతుంది – దురుద్దేశపు ప్రచారాలు అరికట్టాలి:**రాష్ట్రంలో అవసరానికి సరిపడే యూరియా స్టాక్ ఉందని, కొందరు ఎరువుల కొరత ఉందని దురుద్దేశంతో ప్రచారం చేస్తున్నారని సీఎం అన్నారు. ప్రతి ఎరువుల షాపులో స్టాక్ వివరాలను బోర్డుపై ప్రదర్శించాలని, దుకాణాల వద్ద ఆన్‌లైన్ వివరాలు ఉంచాలన్నారు. ఇతర అవసరాలకు యూరియా వాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.**జూలై 25 నుంచి రేషన్ కార్డుల పంపిణీ:**ప్రస్తుతం రాష్ట్రంలో 96 లక్షల 95 వేల 299 రేషన్ కార్డులు ఉన్నాయని, ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు కొత్తగా మంజూరైన రేషన్ కార్డుల పంపిణీ మండలాలవారీగా జరగాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులు, కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. జిల్లా కలెక్టర్లు ఈ కార్యక్రమాన్ని సమర్థంగా సమన్వయం చేయాలని సూచించారు.**క్షేత్రస్థాయిలో పర్యటనలు తప్పనిసరి:**కలెక్టర్లు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితులను సమీక్షించాలని సీఎం ఆదేశించారు. అధికారుల నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ప్రతి రోజు జిల్లాల నుంచి ప్రభుత్వానికి కార్యాచరణ నివేదిక అందాలని సీఎస్‌ను ఆదేశించారు.

## ఆలూర్ రోడ్డును బాగు చేయండి



**మొదటిపేజీ తరువాయి...** బీజాపూర్ హైవే నుండి తంగడిపల్లి రోడ్డు వరకు 12కిలో మీటర్ల దారిలో ఆలూర్, వెంకన్నగూడ, దుద్దాగు, తల్లారం, తంగడపల్లి, మడికట్టు, హుస్సేన్‌పూర్, కొత్తపల్లి, చందిప్పా, ఎన్కేపల్లి, శంకర్‌పల్లి వరకు ఎంతో మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారని, దాదాపు 15ఏళ్లుగా ఈ రోడ్డు గురించి పలుమార్లు పత్రికల్లో వచ్చిన కూడా అధికారులు, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఈ రోడ్డు దుస్తితి యమలోకానికి దారిలా ఉందని, అడుగడుగున గుంతలు, వర్షం పడితే బురదమయంగా మారి ఎన్నో వాహనాలు ప్రమాదాలకు గురైన సంఘటనలు ఎన్నో ఉన్నాయని గుర్తు చేశారు. ప్రజల ప్రాణాలు పోతేకానీ పట్టించుకోరా అని ప్రశ్నించారు. ఇకానైన ఎమ్మెల్యే కాలె యాదయ్య, అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయించాలని కోరారు. ఈ రోడ్డు పరిస్థితిని పట్టించుకోకుంటే రానున్న పంచాయతీ ఎన్నికలను బహిష్కరించాలని గ్రామాల ప్రజలకు సూచించారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా హైద్రాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్‌ఖర్గే జన్మదిన వేడుకల సందర్భంగా కలకొండ మాజీ సర్పంచ్ గౌర్రె రవీందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గౌర్రె ఓంప్రకాష్‌రెడ్డి, గ్రామ మాజీ కోఆప్షన్ సభ్యులు హన్మంత్‌రెడ్డిల ఆధ్వర్యంలో వెంకటయ్యగౌడ్, సైదులు, లక్ష్మణ్‌నాయక్, రాంజీనాయక్ మరికొందరు కాంగ్రెస్‌లో చేరగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వారికి కాండువాలు కప్పి సాధరంగా కాంగ్రెస్‌లోకి ఆహ్వానించినట్లు బికెఆర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మాజీ జడ్‌పిటిసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పురుషోత్తంరెడ్డి, టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, మాడ్గుల మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని కొండల్‌రెడ్డి, నేనావత్ బాలునాయక్, అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు రాత్లావత్ రఘునాయక్, గౌర్రె రాంరెడ్డి, రహీం, సుమన్, మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, పార్టీలో చేరిన కలకొండ గ్రామస్థులు పాల్గొన్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు.

# పాలన... పారేషాన్

**మొదటిపేజీ తరువాయి...** వారు ఇప్పటి వరకు పలు గ్రామాలల్లో ఎవరు వారు ఎక్కడ ఉంటారో తెలియని పరిస్థితి ఉందని పలు గ్రామాల ప్రజల ప్రజల ద్వార తెలస్తుంది. పెద్దేముల్ మండలంలో 37 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఆ గ్రామ పంచాయతీలకు నియమకమైన ప్రత్యేకాధికారులు తమ మాతృశాఖ తో పాటు అదనంగా అప్పగించిన ప్రత్యేక అధికారిక భాద్యతలను కార్యదర్శుల బాగస్వామ్యంతో నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడం , మౌళిక వసతుల కల్పనపై దృష్టి సారించడం వంటి బాద్యతలను ప్రభుత్వం ప్రత్యేకాధికారులకు అప్పగించారు. కాని ఆయారాం ... గయరాం అన్నట్లు క్షేత్రస్థాయిలో పరిస్థితులు దర్శన మిస్తున్నాయి. గ్రామ పంచాయతీలకు నియమించిన ప్రత్యేకాధికారులు మాతృ శాఖ పైనే దృష్టి కేంద్రికరించి గ్రామాలను పట్టించుకోవడం లేదనే విమర్శ స్థానికంగా వ్యక్తం అవుతుంది. కనీసం వారంతో ఓ రోజు గ్రామాల వైపు కన్నెత్తి చూడటం లేదన్న విమర్శలు వినబడుతున్నాయి. గ్రామాలల్లో గ్రామ సభలు నిర్వహించిన సక్రమంగా వెళ్లడం లేదన్న ఆరోపనలు వినబడుతున్నాయి. కనీసం ఏ గ్రామ పంచాయతికి ఎవరు ప్రత్యేకాధికారి ఉన్నారో తెలియని పరిస్థితి ఉందని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. ఇంటి పన్ను వసూళ్లు, పారిశుద్ద పనులపై దృష్టి సారిస్తూ గ్రామ అభివృద్ధిపై కృషి చేయాలి. కాని వారికి అవేవి పట్టించుకోవడం లేదు. బిల్లుల సమయంలో మాత్రం చెక్‌లపై సంతకాలు తప్ప వారి పాలన ఏమి లేద న్న ఆరోపనలు వినబడుతున్నాయి. ముఖ్యంగా వర్షా కాలంలో అంటు వ్యాదులతో పాటు దోమలు, ఈగలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న పట్టించుకోవడం లేదన్న ఆరోపలు వస్తున్నాయి. కొన్ని గ్రామ పంచాయతీలల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడ జాడ లేదు. పంచాయతీలల్లో నిధులు లేనిది ఏమి చేయాలని , ఇప్పటికే వేల రుపాయలు ఖర్చు పెట్టి అప్పుల పాలవుతున్నామని పలు గ్రామాల పంచాయతి కార్యదర్శులు వాపోతున్నారు. కొన్ని గ్రామాలల్లో కనీసం విధిలైట్లు కూడ లేని పరిస్థితి ఉందని పలు గ్రామాల ప్రజల ద్వార వినబడుతుంది. ప్రస్తుతం గ్రామాలు సమస్యలతో కొట్టుమిట్టాడుతు న్నాయి. ప్రత్యేకాధికారుల పాలన నుండి గ్రామాలల్లో సమస్యలు పెరగటం తప్ప ఏ సమస్య పరిస్కారం కావడం లేదన్న ఆరోపనలు వస్తున్నాయి. కనీసం సంబందిత అధికారులు కూడ పట్టించుకోవడం లేదన్న ఆరోపనలు వస్తున్నాయి. గతంలో గ్రామాలల్లో ఉన్న సమస్యలను గ్రామ సర్పంచ్‌ల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిస్కరించుకునేది. వారి పాలన ముగియడం ... ప్రభుత్వం నిధులు సక్రమంగా విడుదల చేయక పోవడం ... ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నియిమంచిన ప్రత్యేకాధికారులు పట్టించుకోక పోవడంతో గ్రామాలు సమస్యలతో సతమత మవుతున్నాయి. సుమారు ఎనమిది నెలలకు పైగ పంచాయతి అధికారులు చేసిన అప్పులు ముప్పవడంతో కార్యదర్శులు ఏమి చేయలేక సతమత మవుతున్నారు. దీంతో పాలన ... పరేషాన్‌గా ఉందని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. ప్రస్తుతం వర్ష కాల అంటువ్యాదుల సమయంలో ప్రత్యేకాధికారులు గ్రామాలల్లో పర్యటించి సమస్యలను పరిష్కరించవలసిన అవసరం ఉంది. ఈ దిశగ చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా మండలంలోని కొన్ని గ్రామ పంచాయతీకు సోంత భవనాలు లేక అద్దె భవనంలో కొనసాగుతున్నాయి. గిర్మాపూర్ గ్రామంలో రేకుల షెడ్‌లో పంచాయతి భవనం కొనసాగుతుంది. దుగ్గాపూర్‌తో పాటు పలు గ్రామాలల్లో అద్దె భవనంలో పంచావుతీలు కొనసాగుతున్నాయి. మరి కొన్ని గ్రామాలకు కొత్త భవనాలు మంజురైన భవనాలు పూర్తి గాక సగంలో నిర్మాణ పనులు నిలచిపోయాయి. వాటిని పట్టించుకునే నాథుడు లేరు.



గిర్మాపూర్‌లో రేకుల షెడ్‌లో కొనసాగుతున్న గ్రామ పంచాయతి భవనం.

**సవాళ్లుగా మారిన పాలన ...**

పంచాయతీలల్లో ప్రత్యేకాధికారుల పాలన సవాళ్లుగా మారింది. గతంలో సర్పంచ్‌లకు ఉండే భాద్యతలు ప్రత్యేకాధులకు ఉన్నాయి. ప్రత్యేకాధికారులు - పంచాయతి కార్యదర్శులు, ఎంపీఓ, ఎంపీడీఓతో పాటు సంబందిత అధికారులు కలసి కనీసం నెలకు ఓ సారి గ్రామాలల్లో గ్రామ సభలు నిర్వహించాలి. గ్రామాలల్లో ఉన్న సమస్యలను తెలసుకోని పరిస్కారం చేయవలసి ఉంటుంది. కాని కొన్ని గ్రామాలల్లో గ్రామ సభలు జరిగిన ప్రత్యేకాధికారులు సక్రమంగా గ్రామ సభలకు హజరు కావడం లేదన్న ఆరోపనలు వస్తున్నాయి. ప్రస్తుతం పలు గ్రామాలు సమస్యలతో కొట్టు మిట్టాడుతున్నాయి. ప్రధాన రహదారులపై మురుగు నీరు ప్రవహించి ప్రజలు రోగాల భారిన పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపనలు వినబడుతున్నాయి. అంతేగాకుండా కొన్ని గ్రామాలల్లో తాగునీరు కలుషితమైతున్న పట్టించుకో వడం లేదన్న ఆరోపలను వినబడుతున్నాయి. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి గ్రామాలకు ప్రత్యేక నిధులు మంజురు చేయాలని పలు గ్రామాల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# రైతుల కంటే ఏది ముఖ్యం కాదు

*మొదటిపేజీ తరువాయి...*

జూన్ నుంచి ఇప్పటి వరకు 21 శాతం వర్షపాతం తక్కువనమోదైనా గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయని తెలిపారు. అన్ని విభాగాలు అప్రమత్తం చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో 150 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా కమాండ్ కంట్రోల్ రూం నుంచి సమన్వయం చేసుకుని ముందుగానే టీంలను పంపిస్తున్నామని తెలిపారు. పోలీస్ కమిషనరేట్లకు సంబంధించిన ఉన్నతాధికారులు గ్రౌండ్ లో ఉండాలని తెలిపారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాల్లో పిడుగుపాటుతో జరిగే నష్టాల వివరాలు నమోదు చేయాలన్నారు. గిరిజనులు అంటువ్యాధుల బారిన పడకుండా ఐటీడీఏ ప్రాంతాల అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. పీహెచ్ సీ సెంటర్లు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కలెక్టర్లు ఆకస్మిక తనిఖీలు చేయాల్సిందే నని,కలెక్టర్లు ఖచ్చితంగా క్షేత్రస్థాయిలో పర్యటనకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేస్తున్నా మన్నామని అన్నారు. అజాగ్రత్తగా ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ప్రతీ రోజు కలెక్టర్ల కార్యాచరణకు సంబంధించి ప్రభుత్వానికి పూర్తి రిపోర్టును అందించాలని సీఎస్ ను ఆదేశిచించారు. వర్షాలను దృష్టిలో ఉంచుకుని సాగునీటికి సంబంధించి వాటర్ మేనేజ్మెంట్ ఉండాలి. 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేసి దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచామన్నారు. యూరియా స్టాక్‌కు సంబంధించి ప్రతీ ఎరువుల షాప్ దగ్గర స్టాక్ వివరాలను బోర్డుపై డిస్ ప్లే చేయాలన్నారు. స్టాక్ డిటైల్స్ ఆన్ లైన్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎరువుల కొరత ఉన్నట్లు కొందరు కృత్రిమంగా క్రియేట్ చేస్తున్నారు. ఆందోళన అవసరం లేదని తెలిపారు. కావాల్సినంత యూరియా స్టాక్ ఉంది. ఇతర వ్యాపార అవసరాలకు యూరియా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల కంటే ఏదీ ముఖ్యం కాదు, ఎరువులకు సంబంధించి ఫిర్యాదులకు ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 96 లక్షల 95 వేల 299 రేషన్ కార్డులు ఉన్నాయి. గతంలో రేషన్ షాపులపై ఆసక్తి ఉండేది కాదు, సన్న బియ్యంతో రేషన్ కార్డులకు డిమాండ్ పెరిగిందన్నారు. రేషన్ కార్డు విలువ, రేషన్ షాపు విలువ పెరిగింది. ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించాలన్నారు. శాసనసభ్యులు, జిల్లా ఇంచార్జి మంత్రులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్లు కో-ఆర్డినేట్ చేసుకోవాలన్నారు. ప్రతీ మండలంలో జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు పాల్గొనాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా లో ఉండే యూరియా షాపులను గుర్తించి, యూరియా ఎంత స్టాక్ ఉందొ వివరాలు తెలుసుకోవాలని సంబంధిత అధికారికి ఆదేశించారు. వర్షాల వల్ల ఎక్కడైనా చెరువు లు, కాలువ లు నిండి ఉంటే ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

## పరిగి ఎస్సై మోహన్ క్రిష్ణను కలిసిన పట్టణ కాంగ్రెస్ నాయకులు...




పరిగి ఎస్సై మోహన్ క్రిష్ణను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు.

**పరిగి. మేజర్ న్యూస్ (జూలై 21)**

పరిగి మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన మోహన్ కృష్ణ ను సోమ వారం పరిగి పట్టణ కాంగ్రెస్ నాయకులు కలిసి పూల మాల శాలువతో సన్మా నించారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలందించాల ని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పరిగి పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, పరిగి టీటీడీ డైరెక్టర్ ఎర్రగడ్డ పల్లి గోపా,ల్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుడుములు యాదయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పడమటి శ్రీనివాస్ పటేల్ ,మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కీసరలో జిఎస్ఆర్ క్రికెట్ పోటీలు

### ముఖ్య అతిధిగా హాజరైన మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి



కీసర,మేజర్ న్యూస్,(జూలై 21):

కీసరలో గుర్రం శ్రీధర్ రెడ్డి (జి.ఎస్.ఆర్) క్రికెట్ పోటీలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. గుర్రం శ్రీధర్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకుని ప్రతి యేడు యువతను ఐక్యం చేసేదేశగా క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది.

ఈ యేడు వేడుకల్లో భాగంగా జరిగిన కీసర లెగసి క్రికెట్ గ్రౌండ్లో యువతకు గుర్రం శ్రీధర్ రెడ్డి మూడు రోజుల పాటు జరిగే క్రికెట్ పోటీల ప్రారంబొత్సవానికి ముఖ్య అతిధిగా మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి విచ్చేసి టాస్ వేసి పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక బీఆర్ ఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వసతుల్లేని మంచాల బస్టాండ్

## మూత్రశాలలు లేక ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు



మంచాల బస్టాండ్

మంచాల, మేజర్ న్యూస్ (జులై 21) :
మండల కేంద్రంలోని బస్టాండ్ కనీస వసతులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత 30 ఏళ్ల క్రితం ఈ బస్టాండ్ నిర్మించగా ప్రస్తుతం మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక అవస్థలు పడుతున్నారు. టాయ్‌లెట్స్ సౌకర్యం లేకపోవడంతో మహిళలు, విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ బస్టాండ్ ద్వారా ప్రతి రోజు మండలంలోని ఆరుట్ల, చెన్నారెడ్డి గూడ, బండలేమూర్, పిసి తండా , చిత్తాపూర్, తాళ్లపల్లి గూడ, తిప్పాయిగూడ, జాపాల తదితర గ్రామాలకు చెందిన ప్రజలు నిత్యం ఏదో ఒక పని మీద మండల కేంద్రానికి వస్తుంటారు. ప్రతి రోజు వందల సంఖ్యలో ఇక్కడి నుండి ప్రయాణం చేస్తుంటారు. బస్టాండ్‌లో బెంచీలు లేకపోవడంతో సమీపంలోని దుకాణాల వద్ద బస్సు కోసం వేచి చూడాల్సి వస్తోంది. బస్టాండ్ ఉన్నప్పటికి కూడా బస్సులు రోడ్డు మీదే ఆపి ప్రయాణికులను ఎక్కించుకుంటున్నారు.

### మూత్రశాలలు నిర్మించాలి..



మండల కేంద్రంలోని బస్టాండ్‌లో మూత్రశాలలు లేక మహిళలు, విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. మం డలంలోని ప్రజలు ప్రతి రోజు నిత్యం ఏదో ఒక పనిమీద మండల కేంద్రానికి వస్తుంటారు. బస్టాండ్ పక్కనే ఉన్న తెలంగాణ గ్రామీణ బ్యాంకుకు నిత్యం వందల మంది మహిళలు వస్తుంటారు. బస్టాండ్‌లో మూత్రశాలలు లేకపోవడం వలన మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం బస్టాండ్‌లో మూత్రశాలలు నిర్మించాలి
– చీర యాదమ్మ, మంచాల

### పట్టించుకోవడం లేదు



బస్టాండ్‌లో మూత్రశాలలు లేక ప్రయాణికులు ఇబ్బం దులు పడుతున్నారు. ఈ విషయమై ఆర్టీసీ అధి కారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. మండల కేంద్రానికి ప్రతి రోజు ఏదో ఒక పని మీద మండల కేంద్రానికి వస్తుం టారు. మరీ ముఖ్యంగా మహిళలు, విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
–అశ్వాల బాల్‌రాజ్, గ్రామస్థుడు, మంచాల

# మాజీ సర్పంచ్ కావలి కృష్ణ కృషితో నర్సప్పగూడలో తీరిన కరెంట్ కష్టాలు

- తరుచు కరెంట్ కోతలతో దశాబ్ధాల కాలంగా ఇబ్బందులు పడ్డ గ్రామస్థులు
- ప్రజల ఇబ్బందులను ఎమ్మెల్యే వీర్లపల్లి, జిల్లా అధికారులకు వివరించి గ్రామంలో 24గంటల నిరంతర విద్యుత్‌కు మాజీ సర్పంచ్ చొరవ
- కరెంట్ కష్టాలు తీరుతుండడంతో హర్షం వ్యక్తం చేస్తున్న నర్సప్పగూడ గ్రామస్థులు



నందిగామ, మేజర్‌న్యూస్ (జూలై 21): పక్కింటోళ్ళకు సమస్యవస్తే పట్టించుకోనివారున్న ఈ రోజుల్లో గ్రామస్థుల ఇబ్బందులను తన ఇబ్బందిగా ఫీలై ఆ సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషిచేసి సఫలుడైన ఆ మాజీ సర్పంచ్‌కు గ్రామస్థులంతా జేజేలు పలుకుతున్నారు. నాయకుడంటే నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ వారికి ఏ సమస్య వచ్చినా పరిష్కరించడంలో ముందుండాలనేందుకు ఆ మాజీ సర్పంచ్ నిదర్శనమని గ్రామస్థులు, యువకులు కొనియాడుతున్నారు. వివరాల్లోకి వెళితే.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల హాయం మొదలు మొన్నటి బిఆర్ఎస్ ప్రభుత్వ హాయం వరకు నందిగామ మండలం నర్సప్పగూడలో వేళాపాళాలేని విద్యుత్ కోతలతో గ్రామస్థులు ఇబ్బందులు పడ్డారు. గ్రామానికి విద్యుత్ సరఫరా అయ్యే లైన్ ఓవర్ లోడ్‌తో పాటు వ్యవసాయ పొలాలకు సైతం సరఫరా అవుతుండడంతోనే గ్రామంలో విద్యుత్ సమస్యలు తీవ్రంగా వుండేవని స్థానికులు తెలిపారు. ఈమేరకు నర్సప్పగూడ గ్రామస్థుల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపాలన్న దిశగా ఆ గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నేత కావలి కృష్ణ స్థానిక యువతతో కలిసి అహర్నిషలు కృషి చేశారు. విద్యుత్ సమస్యను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు, సంబంధితశాఖ ఉన్నతాధికారులకు వివరించి వెంటనే తగిన చర్యలు చేపట్లాని పలుమార్లు వారిని కలిసి నివేదించినట్లు తెలిపారు. ఈక్రమంలో మాజీ సర్పంచ్ కావలి కృష్ణ కృషి ఫలించి ఎమ్మెల్యే వీర్లపల్లి సహకారంతో నర్సప్పగూడ గ్రామపంచాయతిలో శిధిలావస్థకు చేరిన విద్యుత్ స్థంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్త స్థంభాలు ఏర్పాటుచేయడంతో పాటు గ్రామానికి 24గంటలపాటు నిరంతర విద్యుత్ సరఫరా అయ్యేలా ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటుచేయించినట్లు గ్రామస్థులు, నాయకులు వివరించారు. సుమారు 30యేండ్ల కాలంగా విద్యుత్ కోతల మూలంగా ప్రధానంగా వేసవిలో ఉక్కపోతనే కాకుండ రాత్రిపూట అంధకారమయం కావడంతో చిన్నారులు, వృద్ధులు, మహిళలు బయటకు రాలేని పరిస్థితి ఉండేదని, తమ ఇబ్బందులను గుర్తించి నిరంతర విద్యుత్‌కు కృషిచేసిన మాజీ సర్పంచ్ కావలి కృష్ణ మేలును మరువలేమని గ్రామస్థులు కొనియాడారు.



### ప్రజాసమస్యల పరిష్కారంపై పట్టున్న లీడర్ మా మాజీ సర్పంచ్



గుండాల నరేందర్ ముదిరాజ్ – నర్సప్పగూడ

గత ముప్పై యేండ్లుగా వేళాపాలా లేని విద్యుత్ కోతలతో మా నర్సప్పగూడ గ్రామస్థులు ఇబ్బందిపడ్డారు. గ్రామస్థుల సమస్యను తన సమస్యగా భావించి మాజీ సర్పంచ్ కావలి కృష్ణ గ్రామంలో 24 గంటల విద్యుత్ కొరకు ఎంతగానో కృషిచేసినందుకు అందరం ఆనందం వ్యక్తం చేస్తున్నాం. ప్రజా సమస్యల పరిష్కారంపై పట్టున్న లీడర్ కావలి కృష్ణ. రాబోవు ఎన్నికల్లో మా గ్రామస్థులంతా ఆయనకే అండగా ఉంటాం.

### విద్యుత్ సమస్య పరిష్కరించిన మాజీ సర్పంచ్‌కు కృతజ్ఞతలు

కాట్న బాల్‌రాజ్ – నర్సప్పగూడ



నర్సప్పగూడ గ్రామస్థులు ఎదుర్కొంటున్న విద్యుత్ కోతల సమస్యను ఎప్పటికప్పుడు సంబంధితశాఖల అధికారులు, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వివరించి ప్రజల సమస్యను దూరం చేసిన మాజీ సర్పంచ్ కావలి కృష్ణకు మా గ్రామస్థులందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు. సర్పంచ్, ఎంపిటిసి లాంటి పదవిలో లేకున్నా గ్రామానికి 24గంటల నిరంతర విద్యుత్ కొరకు ఆయన అవిశ్రాంతంగా శ్రమించి గ్రామంలో వెలుగులు నింపినందుకు ప్రజలంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా బోనాల ఉత్సవాలు





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 21) : చేవెళ్ల మండలంలో సోమవారం బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మండలంలోని ఆలూరులో కట్ట మైసమ్మ, ముడిమ్యాల మైసమ్మ మడికట్టు బండ్ల బోనాలు, గొల్లగూడపోచమ్మ బోనాలు నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకొని పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పునాకాలు, డప్పుచప్పుళ్లతో బోనాల ఊరేగింపు కన్నుల పండువగా సాగింది. గ్రామ దేవతలైన మైసమ్మ, పోచమ్మ అమ్మవార్లకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఊరేగింపులో ఆలూరు మాజీ సర్పంచ్ విజయలక్ష్మినర్సింలు, మాజీ ఉపసర్పంచ్ కసిరె వెంకటేష్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు తోట చంద్రశేఖర్, గొల్లగూడ హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మెన్ శంకరయ్య, కమిటీ సభ్యులు ముకుంద్‌గౌడ్, శంకర్‌గురుప్రసాద్, మనోహర్‌గౌడ్, శ్రీశైలం, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# తుమ్మలపల్లిలో ఘనంగా పోచమ్మ, మైసమ్మల బోనాల ఉత్సవాలు



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూలై:21): మండల పరిధిలోని తుమ్మల పల్లి లో ఘనంగా పోచమ్మ, మైసమ్మ దేవతల బోనాల పండుగ ను జరుపుకొన్నారు అని గ్రామ బంగారు అంజయ్య తెలిపారు. బంగారు అంజయ్య మాట్లాడుతూ మా గ్రామములో నీ అన్ని కులాలవారు బోనాల పండుగ జరిపారు. ఈ బోనాల పండుగను అత్యంత అరుదుగా జరుపుకుంటారని ఆయన తెలిపారు. స్థానిక అడిషనల్ ఎస్ ఐ. వెంకటేశ్. ఏ ఎస్ ఐ. శక్రునాయక్ వారి బొందోబస్తు నడుమ బోనాల జాతర లా జ్ జరుపుకొన్నమని బంగారు అంజయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

# గండిపేట్ మండలంలో ఘనంగా బోనాల సంబరాలు



గండిపేట్ మేజర్ న్యూస్ ( జూలై 21) బోనాల పండుగ సందర్భంగా గండిపేట్ మండలంలో ఆదివారం బోనాల తో పాటు సోమవారం ఘట్టాలను అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సమర్పించారు. పోతురాజుల విన్యాసాలు శివసత్తుల పూనకాలతో పలు ప్రాంతాలలో బోనాలను ఘనంగా నిర్వహించారు. నార్సింగి పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు ఏర్పాట్లను చేశారు. హైదర్ షాకోట్ గ్రామంలో సోమవారం పలహారం బండి ఊరేగింపులో భారీగా భక్తులు మోక్కులను చెల్లించుకున్నారు.

# 23న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి...

## పి.డి.ఎస్.యు




**వికారాబాద్, మేజర్ న్యూస్ (జూలై 21):** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని, రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలు, జూనియర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ప్రకటించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయివేటు, కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకువస్తామని చెప్పి తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందనీ అన్నారు. ఇప్పటికీ రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి దిక్కులేదని తక్షణమే నియమించాలన్నారు. ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈవో, డీఈవో పోస్టులను భర్తీ చెయ్యాలనీ డిమాండ్ చేశారు. ఇంటర్ కళాశాలలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలనీ, పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలనీ అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక సదుపాయాలు కల్పించి, నిధులు కేటాయించాలనీ కోరారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలనీ,సంక్షేమ హాస్టల్ తో పాటు గురుకులాలకు సొంతభవనాలు నిర్మాణం చేయాలి, ప్రతి మండలంలో గురుకులాలు, మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలి, విద్యార్థులందరికీ ఉచిత బస్ పాసులు ఇవ్వాలనీ,నూతన జాతీయ విద్యా విధానాన్నీ తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ 23న వికారాబాద్ జిల్లాలో ఉన్న ప్రైవేటు పాఠశాలల, జూనియర్ కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులు స్వచ్ఛందంగా బంద్ లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు వికారాబాద్ ఇంచార్జ్ కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్, ఎస్ఎఫ్ఐ నాయకులు శేఖర్, సంగమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# కిష్టాపూర్‌లో ముంపు - దేవాలయంలోకి మురికి నీరు

## వర్షానికి తోడు గోదాం డ్రైనేజీ నీరు చేరి భక్తుల ఇబ్బందులు

**మేడ్చల్,మేజర్ న్యూస్ (జూలై 21) :**
మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టాపూర్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మ, నల్ల పోచమ్మ దేవాలయం ముంపునకు గురైంది. ఇటీవల కురిసిన వర్షానికి తోడు పక్కనే ఉన్న ఓ గోదాం నుంచి మురికి నీరు వచ్చి చేరడంతో ఆలయం మొత్తం నీటమునిగింది. ప్రాంగణంతో పాటు ఆలయ ఆర్చ్ వరకూ నీరు చేరింది. వర్షపు నీటిలో మురికి నీరు కలసి దేవాలయం చుట్టూ నిలిచిపోయింది. దీంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్టు గ్రామస్తుడు వేముల రాజిరెడ్డి తెలిపారు."గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల రోడ్డుపై నిలిచిన నీటికి తోడు, గోదాం నుంచి డ్రైనేజీ నీరు కూడా ఆలయాన్ని ముంచేసింది. దేవాలయాన్ని దర్శించడానికి వచ్చే భక్తులకు నరకయాతనలా మారింది" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



**వర్షపు నీరు మరియు మురికి నీరుతో ఆలయం..**

ఆలయంలోకి చేరిన మురికి నీటిని తొలగించేందుకు మున్సిపల్ కమిషనర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# లక్ష్మీనగర్ కాలనీలో హైడ్రా పరిరక్షించిన పార్కు స్థలం

## తిరిగి కబ్జాకు గురైతుందని కాలనీ వాసుల ఆంధోళన

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(జూలై 21) :** పోచారం మున్సిపాలిటీ పరిధి కొర్రెముల లక్ష్మీనగర్ కాలనీలోని హైడ్రా పరిరక్షించి ఫెనిషింగ్ వేసిన పార్కు స్థలాన్ని కొంత మంది వ్యక్తులు కబ్జాచేస్తున్నారని కాలనీ వాసులు ఆరోపించారు. కొర్రెముల లక్ష్మీనగర్ కాలనీలో సోమవారం కాలనీ వాసులు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ సర్వే నంబర్ 747, 750 లలో 1542 గజాల పార్కు స్థలంను హైడ్రా కబ్జాల నుండి పరిరక్షించి స్థలం చుట్టు ఫెన్సింగ్ చేసి మొక్కలు నాటి బోర్లు వేసిన స్థలంను కొంత మంది వ్యక్తులు అక్రమంగా ఫెన్సింగ్ తొలిగించి 433 గజాల స్థలంను కబ్జాచేస్తున్నారని తెలిపారు. అధికారులు స్పందించి కబ్జాపై తగు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు. నిబంధనల మేరకే ప్లాటు కొనుగోలు చేశాము - ప్లాట్ యజమానురాలు లక్ష్మీ



**పార్కు స్థలం కబ్జాచేశారు అంటూ పత్రాలు చూపుతున్న కాలనీ వాసులు.**

ఆమె కుటుంబ సభ్యులు మేము నిబంధనల మేరకే ఇట్టి స్థలం కొనుగోలు చేసి ఇంటి నిర్మాణానికి హెచ్ఎండిఏ నుండి అనుమతులు తీసుకున్నామని, కొంత మంది వ్యక్తులు తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.

# అరుణాచల పుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సు సౌకర్యం...

## చెంగిచర్ల డిపో మేనేజర్ కవిత

**మేడిపల్లి మేజర్ న్యూస్ జూలై 21:**
విజ్ఞాన విహార యాత్రలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నందున భక్తులు వినియోగించుకోవాలని ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కవిత తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ అరుణాచల పుణ్యక్షేత్ర దర్శనానికి ఈ నెల 25న సాయంత్రం ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. జూలై 25 శుక్రవారం సాయంత్రం చెంగిచెర్ల నుండి ఉప్పల్ బస్టాండ్, ఉప్పల్ చౌరస్తా,నాగోల్ చౌరస్తా, ఎల్బీనగర్, అరాంఘర్ మీదుగా కానిపాకం విఘ్నేశ్వర స్వామి దర్శనం, అనంతరం వెల్లూరు గోల్డెన్ టెంపుల్ అమ్మవారి దర్శనం, అనంతరం అరుణాచల శివ దర్శనం ఉంటుందని డిపో మేనేజర్ తెలిపారు.ఈ నెల 27 ఆదివారం సాయంత్రం అరుణాచలం నుండి బయలుదేరి సోమవారం ఉదయం తిరిగి డిపో కి చేరుకుంటుందని ఆమె పేర్కొన్నారు.ఈ ప్రయాణానికి గాను పెద్దలకు రూ.3900, పిల్లలకు రూ.3300 రవాణా చార్జీ ఉంటుందని ఆర్టీసీ సంస్థ కల్పిస్తున్న ప్రత్యేక దర్శనసౌకర్యాన్ని భక్తులు వినియోగించుకోవాలని కోరారు. ఆన్లైన్ ద్వారా గాని,చెంగిచెర్ల డిపోలో గాని టికెట్లను బుక్ చేసుకోవచ్చని ఆమె చెప్పారు.35 మంది గ్రూపుగా ఉన్నట్లయితే మీ ఇంటి వద్దకే బస్ సౌకర్యము కల్పిస్తామని ఆమె అన్నారు.సంస్థ కల్పిస్తున్న ఈ సౌకర్యాన్ని ప్రతి ఒక్కరూ



వినియోగించుకొని దైవదర్శనం చేసుకుని తరించాలని ఆమె కోరారు.వివరాలకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ డాట్ టీజీఎస్ఆర్టీసీ డాట్ ఇన్ వెబ్ సైట్ ద్వారా గాని, డిపో మేనేజర్ ఫోన్ 7893088433, అసిస్టెంట్ మేనేజర్ 9063413318 నెంబర్లను సంప్రదించి బుక్ చేసుకోవాలని ఆమె కోరారు.

## అమ్మ వారి ఆశీర్వాదంతో నియోజకవర్గం ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి...

### అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే బుయ్యని



**తాండూరు, మేజర్ న్యూస్ (జూలై 21):**అమ్మవారి ఆశీర్వాదం తో తాండూరు నియోజకవర్గం ప్రజలందరూ సుఖ సంతోషంగా ఉండాలి అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని శ్రీ కాళికా దేవి బోనాల పండుగ సందర్భంగా సోమవారం నాడు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, పలువురు నేతలు, తదితరులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు ముందుగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, అమ్మవారి పల్లకి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మ వారి కృపతో అందరు సుబిక్షంగా ఉండాలి అని అన్నారు. అమ్మ వారి దేవాలయం అభివృద్ధి కోసం కృషి చేస్తా అని అన్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నీ ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ చెర్మన్ బస్వారాజ్, ఇట, నరేందర్, నేతలురాజ్ కుమార్, బంటు వేణుగోపాల్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు..



**పూడూర్,మేజర్‌న్యూస్(జూలై 21):** గ్రామదేవతల అనుగ్రహంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ ఎంపీపీ మల్లేశం పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని పూడుగుర్తి, కంకల్ తదితర గ్రామాలలో బోనాల పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. అమ్మవారి కి అత్యంత ప్రీతిపాత్రమైన బోనాలు, ధూప దీప నైవేద్యాలు అమ్మవారికి సమర్పించే భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు మాట్లాడుతూ... అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిం చారు. సకాలంలో వర్షాలు కురిసి రైతుల ఇంట సిరి సంపదలతో వెలుగొం దాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపాల్, సొసైటీ డైరెక్టర్ వెంకటయ్య,యువ నాయకులు వెంకట్ రెడ్డి, శ్రీకాంత్,వీరేశం,రవీందర్, సురేందర్,సురేష్ యువజన సంఘాల సభ్యులు గ్రామ పెద్దలు ,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

### మార్కెట్ కమిటీ ఛైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్



**ఆగ్రోస్ సేవా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న మార్కెట్ కమిటీ ఛైర్మన్**

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 21)** రైతాంగ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ ఛైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆగ్రోస్ సేవా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు యూరియా అందుబాటులో ఉందని ప్రతిపక్ష నాయకులు యూరియా దొరకడం లేదని రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. రైతులు ఎవరు కూడా వారి మాటలను నమ్మకుండా ఆగ్రోస్ సేవా కేంద్రంలో యూరియా అందుబాటులో ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్, నాయకులు వంశీధర్ రెడ్డి పాల్గొన్నారు.

## 3వ మహా సభలను విజయవంతం చేయండి

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** సిపిఐ జిల్లా మూడవ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ నియోజవర్గ ఇన్చార్జి పులిజాల పరుశు రాములు తెలిపారు. పట్టణం లోని సిపిఐ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగష్టు 1, 2వ తేదిలో సిపిఐ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా 3వ మహాసభలు కల్వకుర్తి పట్టణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆగష్టు 1న హైదరాబాద్ చౌరస్తా వద్ద ఉన్న మార్కెట్ యార్డ్ లో మధ్యాహ్నం 3గంటలకు భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నమని తెలిపారు, ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ నరసింహ హాజరవుతారని తెలిపారు, ఆగష్టు 2వ తేదీన ఎంపిడివో కార్యాలయం ఎదురుగా ఉన్న శుభం ఫంక్షన్‌హాల్‌లో సభ ఉంటుందన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా నలు మూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ సభలను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు డాక్టర్ శ్రీనివాసులు, ఊర్కొండ సిపిఐ మండల కార్యదర్శి దార దాసు శంకర్ తదితరులు ఉన్నారు.




## సిపిఐ నాగర్‌కర్నూల్ జిల్లా 3వ మహాసభలను విజయవంతంచేయండి

### - సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం బాల నరసింహ

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కామ్రేడ్, లక్ష్మణాచారి భవన్లో సోమవారం సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశం కే,యేసయ్య అధ్యక్షతన జరిగింది, జిల్లా కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎం బాల నరసింహా పాల్గొని మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణంలో జరగబోయే ఆగస్టు 1,2 తేదీలలో జరిగే నాగర్ కర్నూల్ జిల్లా మూడో మహాసభలను విజయవంతం చేయాలని కోరారు, ఎన్నికల ముందు వచ్చిన హామీలు నెరవేర్చడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయి, కేంద్ర ప్రభుత్వం అధికారం కు వచ్చిన తర్వాత హామీలను అమలు చేయకుండా హిందూ, ముస్లిం మతాల మధ్య స్విచ్ పెడుతూ ప్రజా పాలనను గాలికి వదిలేశారు, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతు భరోసా రుణమాఫీ నిధులు విడుదల చేసి రైతులకు బ్యాంకు అకౌంట్ లో జమ చేయాలని అన్నారు, భారత కమ్యూనిస్టు పార్టీ,( సిపిఐ ) 1925 డిసెంబర్ 26, 2025 డిసెంబర్ 26 100 ఏళ్ళు చరిత్ర కలిగి న పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక్కటి భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని గర్వంగా చెప్పగలము, నిత్యం అనేక ఉద్యమాలు పోరాటాలు హక్కులు కోసం ఎన్నో ప్రాణం త్యాగాల తోటి 1,500 మంది వీరమరణం పొందారు, భారత కమ్యూనిస్టు పార్టీకి పేదల పక్షాన పోరాడిన ఏకైక పార్టీ సిపిఐ, ఎప్పటికీ చరిత్రలో ప్రజల మధ్యనే పదిలంగా ఉంటుందని ఆయన అన్నారు, ఆగస్టు ఒకటవ తేదీ న కల్వకుర్తి పట్టణంలోభారీ ర్యాలీతోపాటు బహిరంగ సభ హైదరాబాద్ చౌరస్తా వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉంటుంది, అందుకు గాను జిల్లా వ్యాప్తంగా సిపిఐ కార్యకర్తలు సానుభూతిపరులు అత్యధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, బహిరంగ సభ ప్రజానాట్యమండలి కళాకారులు బృందంతో ఆటపాటలతోటి వివిధ కళారూపాలలో ప్రదర్శనలు ఉంటాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే, కే,సాంబ శివరావు, సిపిఐ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, హాజరవుతున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, హెచ్ ఆనంద్ జీ, వార్ల వెంకటయ్య, కే కేశవులు గౌడ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టీ, నరసింహ, ఆర్ ఇందిరమ్మ,ఈర్ల చంద్రమౌళి, కొమ్ము భరత్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పి కృష్ణాజి, టీ శివుడు, బొల్లెద్దుల శ్రీనివాసులు, వీ రవీందర్, ఎండి, కుద్బుద్దిన్, డి బాలమురళీకృష్ణ, సూర్య శంకర్ గౌడ్, పుల్జాల పరశురాములు, మారేడు, శివ శంకర్, బండి లక్ష్మీపతి, మధు గౌడు ప్రేమ్ కుమార్, డి,ఆంజనేయులు, డి వెంకటస్వామి, చిన్నపాగ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు,

## ప్రియదర్శిని జూరాల డ్యాం పై ఘోర రోడ్డు ప్రమాదం యువకుడు గల్లంతు

### - సందర్శకులపై దూసుకెళ్లిన కారు

### - జూరాల వద్ద విషాదం.. కొంపముంచిన సెల్ ఫోన్ డ్రైవింగ్

**ధరూర్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని లోని ప్రియదర్శిని జూరాల డ్యామ్ వద్ద ఆదివారం సాయంత్రం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వచ్చిన కారు ఒక బైకును ఢీకొట్టడంతో బైక్ పై ప్రయాణిస్తున్న యువకుడు గాలిలో ఎగిరి నేరుగా డ్యాం నీటిలో పడిపోయాడు ప్రమాద సమయంలో తమపై కారు దూసుకురావడంతో ఒక యువకుడు డ్యామ్ లో పడిపోయి యువకుడు గల్లంతయ్యాడు. మరో యువకుడు తీవ్రంగా గాయపడగా, ఇద్దరు యువకులు మాత్రం ప్రమాదం నుంచి తప్పించుకోగలిగారు. వివరాల్లోకి వెళితే, మానవపాడు మండలం బూడిదపాడు గ్రామానికి చెందిన మహేష్ (21), జానకిరాములు, ఇంకా ఇద్దరు స్నేహితులు కలిసి జూరాల డ్యామ్ సందర్శనకు వచ్చారు. ఆదివారం సాయంత్రం సుమారు 6:20 గంటల సమయంలో వారు డ్యామ్ బ్రిడ్జిపై నుంచి గద్వాల వైపు వెళ్తుండగా, కర్ణాటకకు చెందిన ఓ వ్యక్తి డ్రైవింగ్ చేస్తూ కారు అజాగ్రత్తగా, సెల్ఫోన్ చూస్తూ మోటారు సైకిళ్లను ఢీ కొట్టింది. ప్రమాదం నుంచి తప్పించుకునే ప్రయత్నంలో మహేష్ డ్యామ్లో పడిపోయి గల్లంతయ్యాడు. జానకిరాములు తీవ్రంగా గాయపడ్డాడు. మిగతా ఇద్దరు యువకులు దూరంగా ఉండడంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. గాయపడిన యువకుడిని హుటాహుటిన హైదరాబాద్కు తరలించి వైద్యం అందిస్తున్నారు. ఈ ప్రమాదంలో యువకుడు నదిలో కొట్టుకుపోయాడు ప్రమాదం జరిగిన వెంటనే యువకుడి కోసం రిస్క్యూ బృందాలు గాలింపు చర్యలు ప్రారంభించారు. సోమవారం ఉదయం కూడా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.



## 26న జరిగే చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

### - సీఐటీయు నాయకుల పిలుపు



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్‌ను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ, 26 న జరిగే సీడీఎంఏ కార్యాలయ ముట్టడికై మున్సిపల్ కార్మికుల అధిక సంఖ్యలో హాజరుకావాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ అనుబంధం)జిల్లా అధ్యక్షుడు ఘట్టన్న కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.సోమవారం జిల్లా కేంద్రంలోని స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటిలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ, ఈనెల 26న అనగా శనివారం నాడు హైదరాబాదులో సీడీఎంఏ కార్యాలయ ముట్టడికై తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పిలుపునిచ్చిందని, జిల్లాలోని మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గత కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్న ప్రభుత్వాలు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చేసిన కష్టానికి వేతనాలు సక్రమంగా రాక, ఉద్యోగ భద్రత లేక,వేతనాలు పెంచకుండా మున్సిపల్ కార్మికులతో ప్రభుత్వాలు వెట్టి చాకిరీ చేయించుకుంటున్నాయని విమర్శించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనాన్ని చెల్లించాలని సుప్రీంకోర్టు సూచించిన, ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా మునిసిపాలిటిలలో ప్రజలకు సేవలు అందిస్తున్న మున్సిపల్ కార్మికుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పోరాటాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు స్పందించడం లేదని విమర్శించారు. జిల్లాలో కార్మికులకు సంబంధించిన పీఎఫ్ నగదు ఆరు నెలల నుండి కార్మికుల ఖాతాలో సక్రమంగా జమ కావడం లేదని, దీనివల్ల కార్మికులు తమ అవసరాల కోసం %ళాఖీ% వినియోగించుకుందామంటే అధికారులు అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. అధికార యంత్రాంగం చేసే బాధ్యతరాహిత్యమైన పనులకు కార్మికులు బలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు సంబంధించిన %జుూ×% కూడా సక్రమంగా అమలు కావడం లేదని, కార్మికులు రోగాల బారిన పడితే,తమ సొంత డబ్బులతో ఆసుపత్రులకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార యంత్రాంగం స్పందించి ఈఎస్ఐ పీఎఫ్ లు సక్రమంగా అమలు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా మరణించిన కార్మికులకు సంబంధించిన పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్మికుల చేస్తున్న పోరాటాలకు సీఐటీయు అండగా ఉంటుందని,26 న హైదరాబాద్ లో జరిగే ముట్టడి కార్యక్రమానికి జిల్లాలోని ప్రతి మున్సిపాలిటీలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశాజిల్లా కోశాధికారి మహేష్ కుమార్ ఉపాధ్యక్షులు సంజీవరాజు, ఆనంద్ సహాయ కార్యదర్శులు రాకేష్, రాజు, మధు, గద్వాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు శివ,రవి సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి - డీఎస్పీ నల్లపు లింగయ్య

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్ :** డీఎస్పీ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 05 మంది ఫిర్యాదులను డీఎస్పీ నల్లపు లింగయ్యపరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్లో మాట్లాడి వెంటనే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు అందిన వెంటనే ఎఫైర్ నమోదు చేయాలని తదుపరి కేసు విచారించి పరిష్కరించాలని తెలిపారు. భూ తగదాలకు సంబంధించిన ఫిర్యాదులను సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే తప్పకుండా రసీదు, ఎఫ్ ఐ ఆర్ కాఫీ ఇవ్వాలని పోలీసు అధికారులకు తెలిపారు. జిల్లా పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా భద్రత కల్పించాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని డీఎస్పీ తెలిపారు




## భద్రాద్రి రామయ్య భూములతో తెలుగు రాష్ట్రాలు దేవాలయ భూముల రక్షణకు ప్రభుత్వం చొరవ చూపాలి

### - కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువిర్ యాదవ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రాములవారి భూముల రక్షణకు రెండు తెలుగు ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపాలని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు ఆయన మాట్లాడుతూ రాముడి పేరుపై ఉన్నభూముల రక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ,ప్రస్తుతం రాములవారి గోశాల ప్రహరీ గోడ నిర్మాణానికి అడ్డంకులు తొలగించాలని, గోశాల నిర్మాణాన్ని అడ్డుకుంటున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు ముఖ్యంగా 2018 నుంచి దేవాలయానికి చెల్లించాల్సిన కౌలు (డ్యామేజింగ్ చార్జెస్) వెంటనే చెల్లించాలన్నారు పురుషోత్తపట్నం లోని రామయ్య భూములపై పూర్తి హక్కులు భద్రాద్రి దేవస్థానం కే చెందుతాయని ఇందుకు పాలకులు రాజకీయాలకు అతీతంగా స్పందించి, దేవాలయ భూములు కాపాడాలని సూచించింది. ఏది ఏమైనప్పటికీ భద్రాద్రి రాముల వారి అంగుళం భూమి కూడా వదులుకోవడానికి విలు లేదన్నారు దేవాలయం చుట్టూ ఫెన్సింగ్ వేసి, కబ్జాదారుల నుంచి దేవాలయ భూములకు రక్షణ కల్పించాలని తెలుగు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు భద్రాద్రి రామాలయం ఈవో పై దాడి జరిగి రోజులు గడుస్తున్నా కూడా పాలకులు పట్టించుకోకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేసింది. ఆలయ అధికారులపై దాడులు చేయడం సరైన పద్ధతి కాదన్నారు ప్రస్తుతం తెలంగాణలో ఉన్న నారాయణపేట జిల్లాలోని ఒక్క ఉట్కూర్ మండలంలో దంతనపల్లి గ్రామ శివారులోనే దాదాపు 7 ఎకరాల భూమి ఈ విధంగా మిగిలిపోయాయి. నారాయణపేట మండలంలోని అంతవార్, అయ్యవారిపల్లి దౌల్తాబాద్ మండలంలోని అంగడి రైచూర్ నాగర్‌కర్నూల్ జిల్లాలో ఆవంచ, కొండనాగుల మహబూబ్‌నగర్ జిల్లాలో వేపూరు చిన్నదర్పల్లి, వనపర్తి జిల్లాలోని రామన్పాడు తదితర గ్రామాలలో హంపి వీరుపాక్ష విద్యారణ్య స్వామి పీఠం యొక్క భూములు విస్తరించబడి ఉన్నాయి. ఇట్టి భూములపై. సెక్యులర్ గవర్నమెంట్ పేరిట కాంగ్రెస్ పార్టీ ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ద్వారా హిందూ భక్తుల ద్వారా వస్తూ ఉన్న డబ్బులను ఇలాంటి పీఠల ఆధ్వర్యంలో ఉన్న చిన్న చిన్న దేవాలయాలను వవాటి నిర్వహణను ఏమాత్రం పట్టించుకోవడం లేదు. పైగా హంపి పీఠం భూముల అక్రమ కబ్జాల గురించి అసలే పట్టించుకోకపోవడం వల్ల కోట్లాది రూపాయల విలువ కలిగిన పై మత మందిరాల మఠం యొక్క భూములపై భూ కబ్జాదారుల కన్ను పడి రాజకీయ నాయకుల సహకారంతో కొందరు చేత్తులో అన్యాక్రాంతమయ్యే ప్రమాదం ఏర్పడింది ఈ విషయమై జిల్లా అధికారులు కలెక్టర్‌లు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు

# ఇందిరమ్మ రాజ్యం అంటే... దొంగల రాజ్యం.. దోపిడి రాజ్యం..

### మాజీ ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్

**వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 21):**
ఇందిరమ్మ రాజ్యం అంటే దొంగల రాజ్యం, దోపిడీ రాజ్యం అని ఈ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నిరూపిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్ అన్నారు. నిజామాబాద్ – బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ యువజన విభాగానికి చెందిన నాయకులు అప్రజాస్వామికంగా ఆర్మూర్ పోలీస్ స్టేషన్‌లో ఏకంగా ప్రెస్‌మీట్ నిర్వహించడం... కాంగ్రెస్ నియంత్రుత్వ మరియు దుర్మార్గపు పాలనకు చిన్న ఉదాహరణ అని అన్నారు. ప్రెస్‌మీట్ నిర్వహణకు పోలీస్ సిబ్బంది సహకరించడమే కాక దగ్గరుండి ఏర్పాట్లను చూసుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఇక ముందు రాబోవు రోజుల్లో కాంగ్రెస్ నాయకులు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పి స్థానాల్లో కూర్చుని, జిల్లా పరిపాలన వ్యవహారాలు శాంతి భద్రతలను సైతం వారి ఆధీనంలోకి తీసుకున్న ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదన్నారు. రాబోవు రోజుల్లో రాష్ట్ర విద్యా వ్యవస్థలో... పాఠశాలలను వారి ఆధీనంలోకి తీసుకొని ఉపాధ్యాయులను పక్కకు నెట్టి, వాళ్ల స్థానంలో కాంగ్రెస్ నాయకులను పెట్టి విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ సిగ్గుమాలిన సిద్ధాంతాలను బోధించేలా ఉన్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో సామాజిక మరియు రాజకీయ విలువలకు తూట్లు పొడుస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యం తెస్తాం..

అనేది కాంగ్రెస్ నాయకులకో ప్రార్థన గీతం అయిందన్నారు. పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించే స్థాయిలో ఇందిరమ్మ రాజ్యం ఉంటుందని ఇప్పటివరకు



ఎవరికీ తెలియదని బహుశా ఇదేనేమో ఇందిరమ్మ రాజ్యం అంటే.... ముందు ముందు ఇలాంటివి ఇంకా ఎన్ని చూడాలో అని అన్నారు.

# రొంపల్లిలో ఘనంగా ఆషాడ మాస బోనాల పండుగ...

**బంటారం, మేజర్ న్యూస్ (జూలై 21),:**
బంటారం మండల పరిధిలోని రొంపల్లి గ్రామంలో జూలై నెలలో ఆషాడ మాసంలో నిర్వహించే బోనాల ఊరేగింపు చాలా ఉత్సవంగా డోలు వాయిద్యాలతో పోతురాజు విన్యాసాలతో యువకులు కేరింతలతో ఉత్సాహంగా ఉల్లాసంగా నిర్వహించారు. మహిళలు, గ్రామ ప్రజలు ఆనందంగా ఉండాలని పోచమ్మ అమ్మవారికి పూజలు నిర్వహించారు.గ్రామ ప్రజలు పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని గ్రామంలో అందరూ బోనాలతో భక్తిశ్రద్ధలతో ఊరేగింపు చేసి పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు ,మాజీ సర్పంచులు తాజా మాజీ సర్పంచ్ బొందిలి ఉమాదేవి చందు సింగ్, కురువ వీరప్ప, రాధాకృష్ణ గౌడ్, కోట సంధ్యారాణి భర్త కోట సంగమేశ్వర్, ఆలయ కమిటీ చైర్మన్ తలారి మల్లేశం,మోముల బలరాం,ఆలయ కమిటీ సభ్యులు.. బి. అరుణ్ కుమార్, ఎం. వీరేశం బాబు, తలారి వెంకటయ్య, బైకని బలరాం,పి.లక్ష్మయ్య, తలారి లక్ష్మయ్య, టి రాములు, సిహెచ్.శివప్ప, డా కూరి రాంరెడ్డి, చర్ల వెంకట్ రెడ్డి ,టి.హనుమంతు,మాజీ ఎంపీటీసీలు ఎన్నా రం రమేష్,డాక్టర్ రాములు, బక్క రెడ్డి మోహన్ రెడ్డి,యువ నాయకుడు మేకల సం జు( సన్నీ),తలారి సమ్మప్ప



,బైండ్ల వెంకటయ్య, పెద్దముల్ నర్సింలు, పి.చిన్న నర్సింలు, తోకల సుభాష్,తోకల అనంతరం, యువ నాయకులు ఇందురు నాగరాజు,బైండ్ల అంజి మారేపల్లి జనార్ధన్, గ్రామ పెద్దలు, యువకులు ,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బోనాల జాతరను విజయవంతంగా నిర్వహించారు.

# ఘట్కేసర్ ఎన్టీపీసీ అండర్ పాస్ నిర్మాణం వేగవంతం చేయాలి

### జాతీయ రహదారుల రీజనల్ డైరెక్టర్‌ను కోరిన బీజేపీ నేత ఏనుగు సుదర్శన్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్, (జూలై 21):**
ఘట్కేసర్ ఎన్టీపీసీ ప్రాంతంలో చేపట్టిన అండర్ పాస్ నిర్మాణాన్ని తక్షణమే వేగవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి జాతీయ రహదారుల రీజనల్ డైరెక్టర్‌కు సోమవారం లేఖ రాశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....

వరంగల్ రహదారిపై ముఖ్యమైన బిందువైన ఎన్టీపీసీ కూడలిలో కళాశాలలు, దైనందిన ప్రయాణికులు, యాదాద్రి దైవదర్శనానికి వెళ్తున్న భక్తులతో వాహనాల రాకపోకలు రోజురోజుకూ పెరుగుతున్నాయని పేర్కొన్నారు. అయితే రహదారి గుండా తరచూ జరుగుతున్న ప్రమాదాలు స్థానికులను తీవ్ర భయాందోళనకు గురిచేస్తున్నాయని అన్నారు.అండర్ పాస్ నిర్మాణానికి సంబంధించిన టెండర్ ప్రక్రియలో అనవసరమైన ఆలస్యం చోటుచేసుకుందని, ఇది లక్షలాది ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రారంభమైన పనులు నిలిచిపోయిన నేపథ్యంలో, నిర్మాణాన్ని వెంటనే పునఃప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని సుదర్శన్ రెడ్డి డైరెక్టర్‌ను కోరారు.



# దమ్మాయిగూడలో శుభ్రతా చర్యలు

### వంద రోజుల ప్రణాళికలో భాగంగా పనులు

**కీసర,మేజర్ న్యూస్ (జూలై 21):**
వంద రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో శుభ్రత పనులు చేపట్టారు. బోనాల పండుగను దృష్టిలో పెట్టుకుని అన్ని పోచమ్మ గుడుల వద్ద శుభ్రపరిచే కార్యక్రమం నిర్వహించారు.రోడ్లకు ఇరుపక్కల ఉన్న చెత్తను తొలగించారు. పొదలను తొలగించారు. భూగర్భ మురికినాలాలను శుభ్రం చేశారు.
ఓపెన్ నాలాల పూడికను తీయించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపట్టినట్టు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి, డీఈఈ బాల మురళి, మున్సిపల్ మేనేజర్ ఎ. వెంకటేష్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రభు, వార్డు ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



పారిశుధ్య పనులు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

# వికారాబాద్ ఎస్ఐగా గీరన్న...

### శాంతిభద్రతల పరిరక్షణకు కృషి



**వికారాబాద్, మేజర్ న్యూస్ (జూలై 21):** వికారాబాద్ ఎస్ఐగా గీరన్న సోమవారం బాధ్యతలు చేపట్టారు.ఇది వరకు వికారాబాద్ ఎస్ఐగా పనిచేసిన సత్యనారాయణ రాజు యాలాల ఎస్ఐ –2 బదిలీ కాగా ఆయన స్థానంలో యాలాల ఎస్ఐ గా పనిచేస్తున్న గీరన్న ను వికారాబాద్ ఎస్ఐగా బదిలీ చేశారు.ఈ సందర్భంగా నూతన ఎస్ఐ గీరన్న మాట్లాడుతూ.... శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

## ఎస్ఐ రాఘవేందర్‌ను సన్మానించిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి

**ధారూర్,మేజర్ న్యూస్ (జూలై 21):**



బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి మండల నాయకులతో కలిసి నూతన ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన రాఘవేందర్ ను కలిసిసన్మానించారు.సోమవారం ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన సున్నం రాఘవేందర్ కు మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... మండల శాంతి భద్రతల కోసం ప్రజల అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు.మండలంలో అన్ని గ్రామాల్లో ప్రజలు శాంతియుతంగా ఉండాలని, ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి, చంద్రమౌళి యాత్ర గౌడ్,సీతగారి లచ్చయ్య, చెన్నయ్య,అఫీస్,పోటరి మహేష్ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వరుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే



ఆలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి

**కొడంగల్,మేజర్‌న్యూస్(జూలై21):** కొడంగల్ శ్రీ మహాలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయంలో కొనసాగుతున్న పవిత్రోత్సవాల్లో తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు. సోమవారం రాత్రి స్థానిక శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఎమ్మెల్యేను సత్కరించారు. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం పవిత్ర మాలల సమర్పణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, పురోహితులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్, మేజర్ న్యూస్ (జులై 21)**: జిల్లాలో ఎడతెరపి లేని వర్షాలు కురుస్తున్నందున ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రజలందరు అప్రమత్తం గా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా లో తహశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు అందరు అప్రమత్తంగా ఉండాలని,ఎడతెరపి లేని వర్షాలు, జిల్లాలో కురుస్తున్నాయని, రానున్న రెండు మూడు రోజులు సైతం వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఎక్కడ ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాలు పడుతున్నపుడు ఉరుములు, మెరుపులు వస్తున్నపుడు ప్రజలు ఎవ్వరు కూడ చెట్ల క్రింద, పెద్ద బిల్డింగ్‌ల దగ్గర, నిలబడరాదని, కరెంటు స్థాంభాలను పట్టు కోరాదని, ప్రజలందరూ జాగ్రత గా ఉండాలని సూచించారు. గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో పాతబడిన మిద్దెలు ఉండి శిధిలావస్థకు చేరుకొని ఉంటే అలాంటి వాటిని గుర్తించి వెంటనే అందులో నుంచి కుటుంబాలను ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, మురుగు కాలువలు అన్ని శుభ్రం చేయించాలని ఎక్కడ కాలువలు నిండిపోయి ఓవర్ఫ్లో కాకుండా చూసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీటి నిలువ లేకుండా చూసుకోవాలని, ఈగలు, దోమలు వ్యాప్తి చెంది అంటురోగాలు ప్రబలే ప్రమాదం ఉంటుంది కాబట్టి పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎక్కడైనా పంట నష్టం జరిగితే వెంటనే నివేదిక సిద్ధం చేసి పంపించెందుకు వ్యవసాయ శాఖ అధికారులు సిద్దంగా ఉండాలని తెలిపారు.విద్యుత్ సమస్య లేకుండా చూసుకోవాలని, పాతబడి కుంగిపోయిన విద్యుత్ స్తంభాలు ఉంటే వెంటనే మార్చాలని, వైర్లు కిందికి వేలాడకుండ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికా రులకు సూచించారు. ఎక్కడైనా ఏవైనా సమస్య ఉత్పన్నం అయితే వెంటనే సంబంధిత అధికారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు.



# నేడే షాద్ నగర్‌లో ఇందిరా

# మహిళా శక్తి చెక్కుల పంపిణీ



**జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూలై:21)**: మండల పార్టీ అధ్యక్షుడు చలివెంద్రం పల్లి రాజు మాట్లాడుతూ రేపు షాద్ నగర్‌లోనీ రెడ్ రోజు పంక్షన్ హాలులో మహిళా సంఘాల మహిళలు పాల్గొనాలని ఆయన తెలిపారు. మన ప్రజాపాలన ప్రభుత్వం ఎంతొ ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి చెక్కుల పంపిణీ కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు. మన మండలంలోని 466. మహిళా సంఘాలకు గాను 47. లక్షల రూపాయల. చెక్కుల పంపిణీ చేస్తారని ఆయన తెలిపారు. మన ప్రభుత్వ ము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలను కోటిస్వారాల్లుగా చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయమన్నరు. మన మండలంలోని అన్ని గ్రూపుల వారు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను చెల్లించారు అని ఆయన అన్నారు అందుకే ప్రభుత్వం వడ్డీని తిరిగి చెల్శిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మా ని మండలము లోనీ అన్ని సంఘాల మహిళా సభ్యులు సాకాలంలో పాల్గొని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు కోరారు.

# సమర్పించుకునే మహానీయులను విస్మరిస్తారా?

- విగ్రహాలకు అడ్డంగా గ్రామ పంచాయితీ బిల్డింగ్
- నిర్మాణంపై ఎమ్మెల్యేకు గ్రామస్తుల వినతి


ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వినతి పత్రం అందజేసిన ఆగిర్యాల గ్రామస్తులు

**కొందుర్గు మేజర్ న్యూస్(జూలై 21)**: మహానీయుల అడుగుజాడల్లో నడుద్దాం..మహానీయులను ఆదర్శం గా తీసుకుందాం..మహానీముల స్ఫూర్తిని కొనసాగిద్దామని ఉన్నతమైన ఆశయంతో నిర్మించుకున్న విగ్రహాలకు గ్రామపంచాయితీ భవనాన్ని అడ్డంగా నిర్మించడం ఎంత మాత్రం సరికాదని నిర్మాణాన్ని మరోచోట ఏర్పాటు చేసే విధంగా చూడాలని కోరుతూ సోమవారం కొందుర్గు మండల పరిధిలోని ఆగిర్యాల గ్రామస్తులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వినతిపత్రం అందజేశారు.గ్రామ పంచాయితీ భవనం నిర్మాణం జరిగే స్థలం వెనుక భాగంలో ఇప్పటికే భగత్ సింగ్, చాకలి ఐలమ్మ, కొమురం భీమ్, జయశంకర్, ఛత్రపతి శివాజీ, బాబు జగ్జీవన్రామ్, మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్ వంటి మహానీయుల విగ్రహాలను ప్రతిష్ఠించామని, ఈ స్థలంలో ఆయా కార్యక్రములు జరుగుతున్నాయి ఆగిర్యాల గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఈ స్థలంలో ఉపయోగకరముగా ఉంది అని తెలిపారు.జీ.పీ భవనాన్ని ఆక్కడ నిర్మిస్తే విగ్రహాలకు అడ్డంగా ఉంటుందని మహానీయుల కార్యక్రమాలు జరగడానికి స్థలం ఉండదని గ్రామస్తులు వినతి పత్రంలో పేర్కన్నారు.ఈ విషయంపై తగు విచారణ జరిపి నూతనంగా గ్రామపంచాయితి నిర్మించే భవనాన్ని మరొక్క చోట నిర్మాంచేలా చర్యలు తీసుకొవాలని కోరారు.వినతి పత్రం అందించిన వారిలో గ్రామస్తులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# అనుమతుల పేరిటతో ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోరా?

- ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ ఇసుక రవాణా
- ఇసుక అనుమతి ఇవ్వొద్దని గ్రామస్తులు ధర్నా



**యాలాల మేజర్ న్యూస్ :(జూలై 21)**
పట్టపగలే ఇసుక అక్రమ రవాణా చేస్తున్నా రెవెన్యూ,అధికారులు పట్టించుకోకపోవడంపై యాలాల్,విశ్వనాథ్ పూర్ రైతులు రోడ్డుపై ధర్నా నిర్వహించారు.వర్షాకాలం సరిగ్గా లేకపోవడం వల్ల పంట పొలాల్లోని బోర్లు ఎండిపోతున్నాయని ఈ సమయంలో వరినాట్లు పడాలి కానీ బోరింగ్లలో నీరు లేక వరి నాట్లు ఆలస్యం అవుతున్నాయని అన్నారు,ఈ యాలాల విశ్వనాథ్ పూర్ కాగ్నా నది నుండి 10 ట్రాక్టర్లకు 5 టిప్పర్ లారీలకు ఇసుకను తరలించడానికి రెవెన్యూ అధికారులు ఒకే సారీ 11 రోజులు ఇసుకను తరలించడానికి అనుమతులు ఇవ్వడాన్ని అది కూడా సెలవు రోజులు కూడా అనుమతులు ఇవ్వడాన్ని అనుమానాలకు తావిస్తుందని అన్నారు.కాగ్నా పరివాహక ప్రాంతాలనుండి ఇసుక తరలింపునకు అనుమతులు ఇస్తే పొలాల్లోని బోర్లు ఎండి పోయే ప్రమాదం ఉందని అన్నారు.పార్టీలకు అతీతంగా అందరూ రైతులు ఇసుక అనుమతులు రద్దు చేయాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో యాలాల మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్,విశ్వనాథ్ పూర్,మాజీ సర్పంచ్లు బస్వరాజ్,ఆయిల్ రెడ్డి, అశోక్,జి.వి.రెడ్డి, నాగప్ప, శ్రీనివాస్ రెడ్డి, భాస్కరచారీ, కిషన్ రావు,చందు పటేల్,గొల్ల శ్రీనివాస్,మలిగేరి నర్సిములు, నస్కల్ అజీజ్,బాయిమీది అశోక్,చంద్రప్ప,బోయిని యువరాజ్, విశ్వనాథ్ పూర్, యాలాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఘోరం భర్తను హతమార్చిన భార్య...

- అనుమానిస్తు వేధిస్తున్నాడని హత్య
- గొంతు నులిపి చంపిన భార్య, సహకరించిన తండ్రి
- మృతుడి తల్లి ఫిర్యాదు కేసు నమోదు
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన డి.ఎస్.పి, రూరల్ సీఐ





**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్(జూలై 21)**: తనను అనుమానిస్తు వేధిస్తున్నా డనే కారణంతో భర్తను భార్య హతమార్చిన సంఘటన కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...తాండూరు మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన రెడ్డిపల్లి వెంకటేష్ (32) ( మృతుడు) ను ఆదివారం అర్ధరాత్రి భార్య జయశ్రీ, మామ చెవిటి పండరి కలిసి ప్రతిరోజు వేధిస్తున్నాడని భర్త రెడ్డిపల్లి వెంకటేష్ గొంతు నలిమి హతమార్చినట్లు పోలీసులు, కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.సంఘటన స్థలానికి తాండూర్ డిఎస్పి బాలకృష్ణారెడ్డి, సిఐ నగేష్ ,ఎస్ఐ రాథోడ్ వినోద్ పరిశీలించారు. అనంతరం శవాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.భార్య జయశ్రీ, మామ చెవిటి పండరిని అదుపులోకి తీసుకొని విచారణ చేపడుతున్నారు.తల్లి అంజిలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కరన్ కోట్ ఎస్ఐ వినోద్ రాథోడ్ తెలిపారు.రెడ్డిపల్లి వెంకటేష్( మృతుడు ) ఇద్దరు కుమారులు, చిన్న వయసు తండ్రిని చూస్తూ బోరుమంటూ విలవిస్తున్న చిన్నారులు గ్రామంలోవిషాదం నెలకొంది.

# ఘనంగా బతుల బాపూజీ జన్మదిన వేడుకలు.....



**మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 21)**: కేంద్ర ప్రభుత్వ సహకార శాఖ మాజీ డైరెక్టర్ మరియు విఆర్4యు ఎన్జివో స్థాపక అధ్యక్షులు బతుల బాపూజి పుట్టిన మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ, బిఆర్ఎస్ సోషల్ మిడియా అధ్యక్షులు షేక్ ఆరిఫ్, బిఆర్ఎస్ రాజకీయ సలహదారుడు మరియు అధికార ప్రతినిధి బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి వారి నివాసంలో కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.